క్లుప్తంగా

వెండి ఆభరణం అందజేత

గార్ల: గార్ల సమీపంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామికి గార్లకు చెందిన పుల్లఖండం రమేష్‌బాబు కూతురు, అల్లుడు 300 గ్రాముల వెండి కాసుల ఆభరణంను బుధవారం అర్చకుడు రాముస్వామికి అందజేశారు.

బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థిగా సుజాత



మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థిగా కోనేటి సుజాతకు రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడు మంద ప్రభాకర్ బీఫాంను బుధవారం అందజేసినట్లు బీఎస్పీ మానుకోట పార్లమెంట్ ఇన్‌చార్జ్ దార్ల శివరాజు తెలిపారు. నేడు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ పాలీసెట్ 2024–25 పరీక్షకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, మానుకోట జిల్లా కోఆర్డినేటర్ శోభారాణి బుధవారం తెలిపారు. ఈనెల 28 వరకు అవకాశం ఉందన్నారు. పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

ఎగిసిపడుతున్న మంటలు



కొత్తగూడ: అడవిలో రగిలిన కార్చిచ్చుతో ఏర్పడిన మంటలు ఎగిసి పడుతూ అటవీ శాఖ అతిథిగృహం, సిబ్బంది నివాసాల వరకు వ్యాపించాయి. అతిథి గృహం సమీపంలో ఉన్న వివిధ ఫారెస్ట్ కేసుల్లో సీజ్ చేసిన మూడు ద్విచక్రవాహనాలకు మంటలు అంటుకుని కాలిపోయాయి. సమీపంలో ఉన్న ఇళ్ల వైపుకు మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో గ్రామస్తులు వణికిపోయారు. మంటలు ఇళ్ల వైపుకు రాకుండా బిందెలతో నీళ్లు చల్లుకున్నారు. ఇంత జరుగుతున్నా మంటలు ఆర్పడానికి సిబ్బంది మాత్రం కనిపించలేదు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సినీ నటుడు రాజమౌళి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీగార్డెన్‌లో బుధవారం నలంద డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం రాజమౌళి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడారు. విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, పారామెడికల్ ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు నగేందర్, ప్రసాద్, రమేష్, ఉప్పలయ్య, ముత్తయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

డోర్నకల్: రాష్ట్రం వ్యాప్తంగా బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు, కస్తూర్బా విద్యార్థినులు సత్తా చాడారు. డోర్నకల్ మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపు నుంచి ఎస్ సిద్ధార్థ(962/1000), బి.రజనిక (951), బి.మహేష్(936) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుంచి కె.శశిధర్ (453/470), ఏ.నవ్య(447) మార్కులు సాధించారు. కస్తూర్బా పాఠశాలలో ఎంపీడబ్ల్యూహెచ్ ద్వితీయ సంవత్సరానికి చెందిన బి.సౌందర్య 958 మార్కులు సాధించింది.

మరిపెడ: మరిపెడ మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ఇంటర్ చదుతున్న సోనిశ్రీ ఎంపీసీలో 966మార్కులు, బి.బిందు(బైపీసీ) 952, శ్రావణి (సీఈసీ) 931 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరలో గ్రేసీ(ఎంపీసీ) 460, రోజ (బైపీసీ) 429, సీఈసీ చదువుతున్న బన్ని 500 గాను 401మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

కొత్తగూడ: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని 941 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 135 మందికి 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 163మంది పరీక్షలు వ్రాయగా 118మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కురవి: కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజిలో వంద శాతం ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.సంతోష్ తెలిపారు. ఎంపీసీకి చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సీహెచ్.హర్షితకు 984 మార్కులు, ద్వితీయ బైపీసీ విద్యార్థిని ఎం.శ్రావ్యకు 967 మార్కులు సాధించి జిల్లాలో టాప్‌గా నిలిచారు. అలాగే సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజీలో ద్వితీయ ఎంపీసీలో ఎ.శిరీష 961, కె.శ్వేతకు 961 మార్కులు, ద్వితీయ సీఈసీలో ఎ.నిఖితకు 888, ద్వితీయ బైపీసీలో ఎల్.గాయత్రికి 977 మార్కులు, కె.అక్షితకు 961 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో బి.గీతకు 434 మార్కులు, టి.ప్రియాంకకు 432 మార్కులు వచ్చాయి.

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి శరణ్య బైపీసీలో 431 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని మొదటి సంవత్సరంలో 33 మందికి 25 మంది, ద్వితీయ సంవత్సరంలో 51 మందికి 49 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

గార్ల: మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పల్లెబోయిన ప్రణతి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 468 మార్కుతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది. గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో దివ్యశ్రీ 941 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, చందనశ్రీ 912 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ప్రణతి ఖమ్మంలోని శ్రీచైతన్య కళాశాలలో చదువుతోంది. గార్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 97శాతం, ద్వితీయ సంవత్సరంలో 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో ఎం. అనూష 956 మార్కులు. సీఈసీలో మీనాక్షి 891 మార్కులు, సీఈసీ బి.శ్రీవల్లి 402 మార్కులు సాధించింది.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో ఎం.ప్రవంతి 949, ఎం.శ్రావణి 942 మార్కులు సాధించారు. ఇద్దరు కవలలు కావడం విశేషం. ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో వి.అంజలి 478/500, బి.ఐశ్వర్య 442, హెచ్ఈసీ విభాగంలో డి.అక్షయ 432, జి.నవ్యశ్రీ 408 మార్కులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.భాగ్యం, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకన్న, అధ్యాపకులు అభినందించారు.

బయ్యారం: బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.గౌతమి 929, ఎం.ప్రవళిక బైపీసీలో 919 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శ్రావణి బైపీసీలో 355, లోకేష్ ఎంపీసీలో 349 మార్కులు సాధించారు.

నెల్లికుదురు: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ఏ.కుమార్ 442, పి.అర్చన 440 మార్కులు, ఇంటర్ రెండో సంవత్సరంలో జనిగల శ్రావణి ఎంపీసీలో 980, సాహితి 976 మార్కులు సాధించినట్లు తెలిపారు.

తొర్రూరు: ప్రభుత్వ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని ఎస్.భారతి 969 మార్కులు, బైపీసీ విద్యార్థిని సరస్వతి 944 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీ విద్యార్థిని టి. శ్రావణి 466, బైపీసీ విద్యార్థిని అపర్ణ 421 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన ఇంటర్ సెకండియర్ సీఈసీ విద్యార్థిని వర్షిణి 942 మార్కులు సాధించారు. గుర్తూరు మోడల్ స్కూల్‌కి చెందిన ఇంటర్ సెకండియర్ బైపీసీ విద్యార్థిని అశ్రిత 966 మార్కులు సాధించింది.



హర్షిత, 984(ఎంపీసీ) | శ్రావణి, 980(ఎంపీసీ) | శ్రావ్య, 967 (బైపీసీ) | ఎస్.సిద్ధార్థ, 962 (ఎంపీసీ) | స్పందన, 941(ఎంపీసీ)



దివ్య, 941(ఎంపీసీ) | ప్రణతి, 468(ఎంపీసీ) | కె.శశిధర్, 453(ఎంపీసీ) | శరణ్య, 431(బైపీసీ) | కుమార్, 442(ఎంపీసీ)



ఎస్.భారతి, 969(ఎంపీసీ) | అశ్రిత, 966(బైపీసీ) | శిరీష, 961(ఎంపీసీ) | సీఈసీలో కవలలు ప్రవంతి(949), శ్రావణి (942)

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

మహబూబాబాద్ అర్బన్: క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాస నాగమణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్ ఎంపికలు బుధవారం నిర్వహించారు. ఎంపికైన వారు ఈనెల 28న సూర్యాపేట జిల్లాలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

పేదలను ఆదుకున్న కాంగ్రెస్

గూడూరు: గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు, కూలీలకు పనులు కల్పించి ఆదుకుందని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. మండలంలోని గాజులగట్టులో బుధవారం ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పీఏసీఎస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, ఎండి. యాకూపాష, కన్నబోయిన వెంకన్న పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి



గూడూరు: బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ కళాశాల వరంగల్ అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం అన్నారు. మండలంలోని కొల్లాపురంలో వరంగల్ వ్యసాయ కళాశాల ఆధ్వర్యంలో బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు సామాజిక సేవా పథకంలో భాగంగా చేపట్టిన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపునకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కేవీకే మల్యాల ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి, గూడూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్, భార్గవి పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడం అభినందనీయం



నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల: రోడ్డు ప్రమాదంలో కాళ్లుచేతులు విరిగిన బాధితులకు చేయూత ఫౌండేషన్ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఇటీవల ఆటో ప్రమాదంలో మృతిచెందిన బుచ్చిరాములు, తీవ్రగాయాలైన 8 మందికి చేయూత ఫౌండేషన్ అందజేసిన బియ్యం, సరుకులు, నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు భూక్యా రమేష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, భూక్యా నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జిజ్ఞాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల బృందం

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రస్థాయిలో జిజ్ఞాస పోటీలో మానుకోట నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయస్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిజ్ఞాస పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. విద్యతోపాటు అన్నిరంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ డాక్టర్ తిరునహరి యుగంధర్, విద్యార్థులు నవ్య, ఉదయశ్రీ, అఖిల, భూమిక, ఉషస్ సాయిరాం, వీరసింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చిర్రగోని సారయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా బావోజీతండాలో రామచంద్రు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కూరెల్లి సతీష్, జిల్లా నేత గంట సంజీవరెడ్డి, వీరేష్‌యాదవ్, మల్లేశం, బాబురావు, అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కురవి: పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రాజోలు గ్రామ బీఆర్ఎస్ నుంచి బనసబోయిన వెంకన్న, విష్ణువర్ధన్‌ల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, రాముునాయక్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్: ప్రజాదీవెనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోరుతూ బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, నాయకులు ఎల్దండి వెంకటరెడ్డి, రాంశెట్టి వీరేందర్, భువనగిరి గిరిధర్ గుప్త, జహీర్, ఫెరోజ్, నరసింహారావు, సత్యమనోరమ, తదితరులు పాల్గొన్నారు.



కురవి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కాంగ్రెస్ గెలుపునకు కృషి

నెహ్రూసెంటర్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో జరిగే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మానుకోట పార్లమెంట్ ఇన్‌చార్జ్ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. బలరాంనాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపునకు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధిరెడ్డి, సహాయ కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



నెహ్రూసెంటర్: అభివాదం చేస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలో బుధవారం సీతాసమేత రామ అనుచర లక్ష్మణ్, హనుమాన్‌ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ హాజరై పూజలో పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం, దుబ్బతండా, గన్యాతండా గ్రామాల్లో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు అంజయ్య, భారతి, రాంబాయి పాల్గొన్నారు.

సీతారాంనాయక్‌ను గెలిపించాలి

డోర్నకల్: బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్‌ను గెలిపించాలని ఆయన కోడలు ప్రియాంక కోరారు. మండలంలోని దుబ్బతండాలో బుధవారం ఆమె బీజేపీ నాయకులతో కలిసి పర్యటించి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పూజలు నిర్వహించారు.

బీజేపీని ఓడించండి

నెహ్రూసెంటర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఎంఆర్‌పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీను, రాధా, సుధా, సతీష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

మోదీకి బుద్ధి చెప్పాలి

తొర్రూరు: ఫాసిస్ట్ విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోదీకి ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు సంపత్, ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పెద్దవంగర: మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి అశోక్ రెడ్డి బుధవారం తన ద్విచక్రవాహనంపై తొర్రూరు డివిజన్ కేంద్రానికి తన వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తున్నాడు. సూర్యాపేట జిల్లాకు చెందిన బారాజు వెంకన్న ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో పెద్దవంగర పోలీస్‌స్టేషన్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదుగా ఢీ కొన్నాయి. దీంతో అశోక్‌రెడ్డి తీవ్రగాయాలు కాగా వెంకన్నకు స్వల్ప గాయాలు అయ్యాయి. తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

మాజీ సర్పంచ్ వెంకన్న మృతి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని వీఎస్.లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పర్కాల వెంకన్న (56) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గ్రామానికి వెళ్లి వెంకన్న మృతదేహం వద్ద నివాళులర్పించారు.

తాగునీరు అందించడంలో విఫలం

గార్ల: ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, కనీస సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం సేరిపురం పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని ఏఐకేఎంఎస్ నాయకుల బృందం సందర్శించింది.

ముందుకొస్తున్న దాతలు

కొత్తగూడ: తల్లితండ్రులు లేని యువతి వివాహానికి దాతల సాయం కొనసాగుతుంది. సాక్షిలో యువతి వివాహనికి ఊరంతా బంధువులే శీర్షికన ప్రచురితం అయిన కథనానికి దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తున్నారు. ఇప్పటి వరకు దాతల ద్వారా రూ.1,00,436 వచ్చాయి.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న బొలెరో

గూడూరు: మండలంలోని బొద్దుగొండ వద్ద జాతీయ రహదారిపై వస్తున్న మానుకోట ఆర్టీసీ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు వరంగల్ వైపునకు వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన ఓ బొలోరో వాహనం ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ డి.ఈర్యా అప్రమత్తతో ప్రమాదం తప్పింది.

కేసు నమోదు

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో జంపాల అనసూర్య అక్రమంగా గుడుంబా విక్రయిస్తుందనే సమాచారంతో ఆమె ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, 8 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు.

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నెహ్రూసెంటర్: మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విదానాలపై పోరాడుతూ మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధా పిలుపునిచ్చారు. హమాలీ కార్మికుల సమావేశం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సీతారామయ్య, విశ్వనాధం, శ్రీధర్, నాగరాజు పాల్గొన్నారు.